1

# జల ప్రళయానికి ముందు కాలం

## సృష్టినుండి జల ప్రళయంవరకు
## క్రీ. పూ. 4004-2348 (ఆది. 1:1-8:13)

**పరిచయ భాగము: ఆదికాండము.** – ఆదికాండము (తరము, ఆరంభము) "ఆరంభముల గ్రంథము." ఆది. 1:1 అన్నిటి ప్రారంభాన్ని యిస్తుంది. "తరముల యొక్క" అనే ప్రయోగము ఈ క్రింది పది సార్లు వస్తుంది: "భూమ్యాకాశములు ... వాటి ఉత్పత్తి క్రమము," ఆది. 2:4; "ఆదాము యొక్క," 5:1; "నోవహు యొక్క," 6:9; "నోవహు కుమారుల యొక్క," 10:1; "షేము యొక్క," 11:10; "తెరహు యొక్క," 11:27; "ఇష్మాయేలు యొక్క," 25:12; "ఇస్సాకు యొక్క," 25:19; "ఏశావు యొక్క," 36:1; "యాకోబు యొక్క," 37:2. ఈ ప్రయోగ పద్ధతి ఆకస్మికం కాదు. రచయిత ఆరంభముల చరిత్రను తెలివిగలిగియే చర్చిస్తున్నాడు. బైబిలులోని మొదటి రచనకున్న ఈ స్వభావం ముందుగానే దృష్టికి ఆనింది. మరియు "ఆదికాండము" అని తగినట్టుగానే పిలువబడింది.

**1. విశ్వం యొక్క ఆరంభం** (ఆది. 1:1). – ఎ. సమస్య వివరింపబడింది. – ఒక ఉక్కు కడ్డీ యివ్వబడినట్లయితే, సుత్తులుగా, నాగటి నక్కులుగా, సూదులుగా, వాచ్ స్ప్రింగ్స్ వగైరాలుగా మనం చేయవచ్చు. అది సృజించడం కాదు; అది రూపాంతరీకరణం. ఉక్కు ఎక్కడనుండి వచ్చింది? దాన్ని ఎవరు చేశారు? ఇక్కడ విశ్వం ఉంది; సూర్యుడు, నక్షత్రాలు, సముద్రాలు, వేల రకాలైన జీవిత విధానాలు ఉన్నాయి. అసలు ప్రశ్న మార్పును గురించి కాదు. మూలాన్ని గురించి.

బి. సమస్య పరిష్కరించబడింది. – తరాల కొలది వివాదము సమస్యను కలిగించింది.[1] "నిత్యము"; "స్వంతగా చేసికొన్న"; "ఆకస్మిక సంభవం"; అని కొన్ని పరిష్కారాలుగా యివ్వబడ్డాయి. అతిదేవతా పూజతో మిగతా పరిష్కారాలు తమ రూపాలను మార్చు కొన్నాయి. అభిప్రాయాల బాబెలు మధ్య, ఆకస్మిక సంభవం ఏదీ లేనట్టున్నూ; ఏదీ కూడా తన్ను తాను నిర్మించుకోలేదన్నట్టున్నూ, పరిపూర్ణమైన ప్రతి దానికి తగినంత కారణం ఉండాలన్నట్టున్నూ మన రచయిత స్పష్టంగా చూస్తున్నాడు. దైవ ప్రేరేపిత కాలంనుండి వచ్చిన ఒకే వాక్యం సమస్యను పరిష్కరిస్తుంది; "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది. 1:1). దేవుడే పరిష్కారమై ఉన్నాడు. దేవునికి అప్పగించితే, "ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిరపరచబడెను" (కీర్తన. 33:9).

సి. కాలము. – "ఆరంభంలో" – విజ్ఞాన శాస్త్రం వివేకంతో మిలియన్ సంవత్సరాలను

గురించి మాట్లాడుతుంది. మంచిదే; వస్తువుల మూలాన్ని వేలకొలది యుగాలకు అన్వయిస్తుంది. అవసరాన్ని ఆది. 1:1 తీరుస్తుంది.

**2. ఆదికాండము యొక్క క్రమము** (ఆది. 1:2-2:3). - (ఎ) ప్రారంభపు అవ్యక్త స్థితిని, - "నిరాకారముగాను శూన్యముగాను"; (బి) క్రమపరచు శక్తి; "దేవుని ఆత్మ జలముల మీద అల్లాడుచుండి"నట్టును; (ఆది. 1:2) (సి) ఒక దాని వెంట ఒకటి వచ్చిన ఆరు దినాలు లేక ఆదికాండపు క్రమంలోని కాలాలు ఉన్నట్టు సృష్టి రికార్డు సూచిస్తోంది. (1) వెలుగు ఆరంభం. నెబ్యులార్ సిద్ధాంతానికి లాప్‌లాస్ కర్త. ఆదికాండానికి ఆధారంగా ఉండడానికి అది ఉంచబడలేదు, విశ్వాన్ని గూర్చి లెక్క చెప్పడానికి అది గ్రహించబడింది. ఆ సిద్ధాంతం ప్రకారం, తీవ్రమైన వేడిని పుట్టించే వెలుగు వాయు పదార్థము ద్రవంగా మారడాన్ని వెంబడించిందట. సూర్యునికి ముందు వెలుగును పెట్టిన మోషేను వెర్రివాడని పిలిచిన జనులు అదే పనిని చేసిన లాప్‌లాస్‌ను శాస్త్రవేత్తగా చేశారు. (2) విశాలమునకు ఆది. భూమి ఉపరితలం చల్లగా అయ్యింది; ఆవిరి కమ్మిన దట్టమైన పొరలు ద్రవీభవించి వర్షంలా పడ్డాయి లేక మేఘాలులా లేచాయి, ఆకాశ విశాలము అంతులేని దృశ్యమైన నీలిరంగు దేరాలా రూపొందింది. (3) ఖండాలు, సముద్రాలు, వృక్షజాలముల ఆరంభము. విశ్వవ్యాప్తంగా సముద్రమున్న సమయం ఒకటి ఉన్నట్టుంది, అప్పుడు ఖండాలుగాని, ద్వీపాలుగాని, తీరపు సారగాని లేనట్టుంది. దేవుడు పలికాడు; సముద్ర గర్భంలోనుండి ఖండాలు లేచాయి; సముద్రాలలో ద్వీపాలు అక్కడక్కడ నిలిచాయి, మొదట్లో వస్త్రహీన మన్నట్టును, ఫలరహితంగాను ఉన్నాయి గాని, కాలక్రమంలో వృక్షజాలంతో అవి వస్త్రధారణ చేయబడ్డాయి. (4) సూర్య, చంద్ర, నక్షత్రముల ఆరంభం. సృష్టి రికార్డు "గోచరమయ్యెడి" వస్తు రూపంలో ఉన్నటు భావించవచ్చు. అంటే, భూమిమీదనుండి చూచేవారికి కన్పించే సంఘటనలుగా వర్ణించబడింది. నాల్గవ కాలానికి ముందే ఆకాశపు తారలు నిస్సందేహంగా ఉండియున్నా, అప్పుడు భూమిమీద ఉన్న వారికి దృశ్యమయ్యేలా అవి రూపొందాయి. (5) సముద్ర జీవులు (జల చరములు) ఆకాశ పక్షుల ఆరంభము. జీవుల చలనం జరిగింది. అప్పటివరకు భూమిమీద ఏ జంతువూ నడవలేదు, గాలిలో ఏ పక్షీ ఎగుర లేదు, సముద్రంలో ఏ చేపలు ఈదలేదు. మరోసారి దేవుని శాసనం బయలుదేరుతుంది, ఆకాశము, సముద్రాలు జీవులతో ముసురుకోబడ్డాయి. అది చలించు ప్రాణులు, ప్రాకెడు జంతువులు, ఆకాశ పక్షులు, సముద్రపు చేపల కాలము. (6) భూమిమీద - ప్రాణము, నరుడు. ఆరవ కాలపు గుణము-నరుడు; మనిషి గుణ లక్షణము దేవుని పోలికలో చేయబడడం (ఆది. 1:27). ఈ అధ్యాయములో "సృజించెను" అనే పదం ముమ్మారు వినియోగింపబడింది: భూమ్యాకాశముల సందర్భములో 1:1; జంతు ప్రాణులు సృజింపబడడంలో 1:21; మనిషి ఆరంభములో 1:27. లేనివి ఉన్నవి అనేవాటికి మధ్య తొలి రేఖ గీయబడింది, రెండవది ప్రాణులు ప్రాణం లేని వాటికి మధ్య గీయబడింది, మూడవది, మృగమునకు నరునికి మధ్య గీయబడింది. తన అడుగు భాగాన నరుడు తాను తిరిగి వెళ్లే భూమిని పోలి, భూమిలో తన వేర్లను పాతుకొని నిలుచు చెట్టును పోలి, భూమిమీద సంచరించు జంతువును పోలియున్నాడు. అయితే అతడు ఆ జంతువులవలె గాక, అతని ముఖము పైకి చూచేదిగా కలిగియున్నాడు. అతడు దేవుని స్వరూపంలో

ఉన్నాడు – (i.) వివేకము కలిగి గ్రహించు శక్తిలో. నరునికి ముందే క్రమము, రమ్యత ఉన్నాయి; అయితే ఆ క్రమాన్ని, సౌందర్యాన్ని అభినందించే వాడెవడూ లేడు, లేక కారణాన్ని, ఫలితాన్ని జత చేయగలవాడు లేడు. దేవుడు మాత్రమే అలా సృజించగలడు; దేవుని స్వరూపంలో ఉన్న నరుడు మాత్రమే దేవుని సృష్టికిగల ప్లానును దాని సౌందర్యాన్ని గ్రహించగలడు. (ii.) వివేచనలోను, వివేకములోను, ఫీలింగ్సును సరిగా ఉపయోగించు కోడంలో. (iii.) వివేకమైన వాటిని కోరుకొనే శక్తిలోను. (iv.) నీతిగల స్వభావంలో తప్పు ఒప్పులు ఎరుగుటలోను. (v.) అధికారంలోను – సరిగా ఉపయోగించుకోగలడు. "ఏలుదురుగాక," అనే పద ప్రయోగం (ఆది. 1:26), ఒక చోట స్థిర నివాసము ఏర్పరచుకొనే నరుని తత్వాన్ని సూచిస్తుంది. భూమి, దాని ఫల సాధనములన్నిటిని వానికి అప్పగిస్తుంది. భౌతిక సృష్టిని నైతిక భావంతో ధరిస్తుంది: దాని అంతము నరుడు, వాని సర్వోత్కృష్టమైన అంతము దేవుడు.

సృష్టి రికార్డులోని ఒకటి రెండు లక్షణాలు ప్రత్యేకమైన గుర్తింపుకు తగినవైయున్నాయి. (1) విజ్ఞాన శాస్త్రం స్థాపించిన ఫలితాలతో గుర్తింపదగిన ఏకీభావం అది కలిగియుంది; అంటే, ఆరంభం ఉందని; క్రమానికి ముందు నిరాకారము శూన్యము ఉందని; సృష్టి ఒకే సమయంలో కలిగింది కాదు, ఒకదాని వెంట మరొకటి కలిగిందని; దాని వెనువెంట పురోభివృద్ధి ఉందని; ఈ పురోభివృద్ధి తక్కువ వాటినుండి హెచ్చయిన జీవులలోనికి కలిగిందని రోజురోజుకు జరిగిన సృష్టి చూపింది. డార్విన్ గాని, టిన్‌డల్ గాని, హక్స్లీ గాని, అలాంటి విజ్ఞాన యుగం కాని కాలంలో అంత మంచిగా ఊహించగలిగి ఉంటారా? (2) అది కేవలం చరిత్రయే కాదు. చరిత్రయైతే మానవ సమాచార మూలాలను ఉపయోగించుకొంటుంది; నోటి మాటల పారంపర్యాలు, వ్రాయబడిన చట్టాలు, డాక్యూమెంటులు, ప్రాచీన జ్ఞాపక చిహ్నాలు వీటిలో కొన్నియై ఉంటాయి. ఏ పారంపర్యం కూడా నరుడు భూమిమీద ప్రత్యక్షం కాక పూర్వానికి వెళ్లలేదు. అది అపొకలిప్సీ అయ్యుండాలి, అంటే మానవాతీత ప్రత్యక్షతయై ఉండి తీరాలి. బైబిలు ఎలా తెరుచు కొంటుందో, అలాగే అది మూసికొంటుంది. ఎరుగలేని గతం, తెలిసికొన వీలుపడని భవిష్యత్తు బయలుపరచబడిన దృశ్యాలతో బైబిలు తెరుచుకొని, మూసికొంటుంది.

**3. పాపపు ప్రారంభము** (ఆది. 2:4–3:24). – ఆది. 1:1–2:3 సృష్టియొక్క సాధారణమైన విషయాన్ని తెలుపుతోంది. ఈ భాగం మానవుని గూర్చి సమాచారమిచ్చేటట్టు పొందుపరచబడింది. తొలి భాగంలో నరునితో చేర్చి ప్రకృతి చర్చ నీయాంశమయ్యింది. ప్రకృతి యావత్తు అనంతమయిన, జ్ఞానపూరితమైన మూలమగు దేవుని యొద్దకు జాడకట్టిపోతుంది. రెండవ భాగంలో నరుడు ఘనమైన చర్చనీయాంశ మౌతాడు. మానవుడు తన సృష్టికర్తుని స్వరూపంలో ఉన్నందున, తన నిజమైన బాంధవ్యంలో అతడు సృష్టికి కిరీటంగాను ప్రభువుగాను నిలుపబడతాడు.

ఎ. **ఆరంభ స్థితి**. – ఇక్కడ మనం సరిగ్గా చరిత్రలో ప్రవేశించాం. బయల్పాటు మానవ వివేకపు మూలాలను వినియోగించుకోవచ్చు. ఆరంభ స్థితిని గూర్చిన మన జ్ఞానము (1) మానవుని నివాస స్థలానికి వెళ్లుతుంది. అది ఏదెను. రెండు ప్రముఖమైన యూఫ్రటీస్ మరియు హిద్దెకెలు (టైగ్రిస్) నదులు ఆసియా నైఋతి ప్రాంతాన్ని

సూచిస్తున్నాయి. వ్యాపించిన పారంపర్యం, నవ విజ్ఞాన పరిశోధనలతో స్థిరపరచబడినదై, కాకాసస్‌కు దక్షణంగా ఉన్న ఉన్నత భూములు మానవ డోలా క్రమాన్ని సూచిస్తున్నాయి. (2) సమాజము. నరుడు ఒంటరి తనానికి గాను సృష్టింపబడలేదు సరిగదా, తనకంటే హెచ్చైన మృగ జీవులతో సహవాసానికి నిర్దేశింపబడలేదు. స్వజాతితోను కుటుంబ జీవనంలోను ఘనమైన ఉద్దేశాలను సాధించేవాడుగా ఉంటాడు. హవ్వ సృష్టి అవసరమైన ఏకత్వాన్ని, జాతియొక్క సమానత్వాన్ని బోధిస్తుంది. (3) వృత్తి. నరుడు సోమరిగా ఉండడానికి ఎన్నడూ ఉద్దేశింపబడలేదు. సోమరితనంలో శక్తులు తుప్పుపడతాయి, నైతిక గుణాలు నశిస్తాయి. గనుక ఏదెను తోటను సేద్యపరచుటకును దాని కాయుటకును అతడు అందులో ఉంచబడ్డాడు. (4) నైతిక స్థితి. దేవునితో సంపూర్ణ సహవాసము, నిర్దోషత్వము మరియు నమ్మకముతో పరిపూర్ణ ఆశీర్వాదము; అధికమైన స్వాతంత్ర్యపు స్థితిని చరిత్రకారుడు చిత్రిస్తున్నాడు; "ఈ తోటలోనున్న ప్రతి వృక్షఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును" (ఆది. 2:16); కాని ఒక ఆంక్షతో, "అయితే మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినకూడదు" (ఆది. 2:17). స్వాతంత్ర్యానికి హద్దులుండాలి. మనిషి చట్టాన్ని గౌరవించాలి, స్వార్థపరమైన యిచ్ఛలను శ్రేష్ఠతకుపయోగించాలి. భూమిమీద ఏలికయై, అతడు (పరలోకమందున్న) దేవునికి లోబడియుండాలి.

**బి. అతిక్రమము.** – అప్పటికే పాపము, పాపి లోకంలో వెలిశారు. ఆ రెండింటికి ఏదెను దారి తీసింది. సర్పము సాతాను యొక్క గురుతుగా గాని, లేక ఏజెంట్‌గా గాని ప్రత్యక్షమయ్యింది (యోహాను 8:44; ప్రకటన12:9; 20:2లను పోల్చి చూడు). శోధన, పాప మార్గాన్ని గమనించు: అక్కడ, "ఈ తోట చెట్లలో దేని ఫలమునైనను మీరు తిన కూడదని దేవుడు చెప్పెనా?" అనే పులకరింపజేసే ప్రశ్న ఉంది. అప్పుడు ఒక హేయమైన అబద్ధం పుట్టింది: "మీరు చావనే చావరు" (ఆది. 3:1, 4). దానితో దేవునియందు అపనమ్మిక, తప్పుడు వాంఛ, తప్పుడు ఎన్నిక, బాహాటమైన అవిధేయత అనేవి ఒకదానివెంట ఒకటి జరిగిపోయాయి. దేవుని కడకు చేరితే ఇవన్నీ మారిపోతాయి; సత్యమునందు విశ్వాసము, దేవునియందు నమ్మిక, సరియైన వాంఛ, సరియైన ఎన్నిక, దేవుని చిత్తానికి బాహాటమైన విధేయత అనేవి జరగాలి.

**సి. దండన.** – దానితో, సహజమైన, అవసరమైన, దోషారోపణ దూరస్థులవ్వడం అనే ప్రతిఫలం వెంటాడి, ఆదాము హవ్వలు "దాగుకొనేలా చేసింది" (ఆది. 3:8). అక్కడ, స్త్రీపై గర్భవేదన హెచ్చు చేయబడడం, పురుషునిపై ప్రయాస అధికం చేయబడడం అనే న్యాయవిధి వచ్చింది; అయినప్పటికీ, ఉన్నతమైన నిరీక్షణ, సర్పము యొక్క తలను చితుకత్రొక్కు సంతాన వాగ్దానము అనే రెండును యివ్వబడ్డాయి. ఆది. 3:15లో, పోగొట్టుకొనిన ఏదెను గుమ్మము వద్దనే, క్రీస్తునందలి విమోచన కార్యక్రమాన్ని గూర్చిన కాంతిలేని ప్రవచనాన్ని కనుగొంటాం.

**4. సృష్టి ప్రతి ధ్వనులు, పతనము.** – ఆసక్తిని కలిగించే గొప్ప వాస్తవముల జాడలు కలిగియున్న ప్రాచీన సాహిత్యము ఇక్కడ దాఖలు చేయబడింది.[2] అయితే అవి అన్యజనుల భావాలతో పాడుచేయబడ్డాయి, మరియు దైవ ప్రేరేపితమైనదై గంభీరమైన రికార్డునుండి అది ఎంతో క్రిందికి పడిపోయింది. "సృష్టి సందేశాన్ని పోలి, పతనపు కథయు లోకమంతట

సంచారం చేసింది. అన్య జనములు వారి భూ గర్భ శాస్త్రానితో, వారి చరిత్రతో, వారి పురాణ గాథలతో కలిపి దాన్ని తిరిగి నాటారు. అయినా నీవు దాన్ని గుర్తించలేనట్టుగా దాని రంగుగాని, స్వభావంగాని ఎన్నడు పూర్తిగా మార్చబడలేదు. ఇక్కడ, ఎలాగున్నా, సార్వత్రిక మానవుడు అనే గుణగణముగల లోకవ్యాప్తమైన వాస్తవం, చట్టము, మరియు సృష్టి మూలుగులు, క్రీస్తుయేసునందలి విమోచన, తమ సాక్ష్యమందు ప్రతి మనిషి యొక్క హృదయము అక్షరార్థంగా, ఈ వర్ణన చాలా సత్యమైనదని చెప్పడానికి చట్ట విరుద్ధంగా రహస్యమైన ఆలోచన చేస్తుంది."[3]

**5. బలి ప్రారంభము** (ఆది. 4:1–15). – తొలి మానవ కుటుంబములోనికి వచ్చిన పిల్లలు అటు సూర్య కాంతిని యిటు నీడను కూడా తెచ్చారు. అన్నదమ్ములు వృత్తులలోను, తాము తెచ్చిన అర్పణలోను తేడాగా ఉన్నారు. ఆ మనుష్యులిద్దరిలో యింకా లోతైన వ్యత్యాసాలున్నాయి. కయీను భూమిని సేద్యం చేసేవాడు, హేబెలు గొర్రెల కాపరి. ఒకడు తన పొలము పంటలోని భాగాన్ని తెచ్చాడు, అంటే, కృతజ్ఞతార్పణ తెచ్చాడు. మరొకడు తన మందలో తొలిచూలు పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని తెచ్చాడు అంటే, పాప పరిహారార్థబలిని తెచ్చాడు. ఏదెనులోని తమ నిర్దోషత్వపు స్థితియందు ఆదాము హవ్వలు అర్పించియుండవచ్చు, అలాటి అర్పణనే కయీను తెచ్చాడు. దానిలో పాపపు భావనను వ్యక్తపరచేదిగాని, క్షమాపణ కొరకు వేడుకొనే భావంగాని ఉండదు. పైగా, తన తమ్మునికి ఉన్న విశ్వాసము కయీనుకు లేదు (హెబ్రీ. 11:4). తన స్వభావము హేబెలుతో పోల్చి చూస్తే, విశ్వాసములేనిది, స్వనీతిగలది, స్వయిష్టంతో కూడింది. ఏదెను గుమ్మమునొద్ద అది పరిసయ్యుడు, సుంకరి సంఘటనలో ఉంది. కయీను యొక్క తీక్షణమైన ద్వేషము అతని నరహత్యకు నడిపించింది; హేబెలుకున్న నమ్మకము అతని హతసాక్షిగా నిలిపింది. మొదటిగా రక్తపు మరకలతో నిలిచిన మనుష్యుల పొడవైన లైన్‌లో అతడు మొదటిగా నిలిచాడు, రెండవదిగా, దేవుని ఘనమైన నాయక పాత్రలలో అతడు బహు శక్తిగలవాడై యున్నాడు.

**6. కయీను వంశావళి** (ఆది. 4:16–26). – కయీనుకు హనోకు అనే కుమారుడు కలిగాడు. అతని కుమారుని పేరునుబట్టి హనోకు అనే ఊరు కట్టాడు. తండ్రి ఎలాటివాడో కుమారుడును అలాటివాడే. కయీను సంతతివారు సాహస కృత్యములుగల భక్తిహీనమైన జనమైయున్నారు. కయీను, హనోకు, ఈరాదు, మహూయాయేలు, మతూషాయేలు, లెమెకులు ఈ వరుస క్రమంలో వస్తారు. నిస్సందేహంగా వారికి ప్రక్కదారులున్నాయి. ఇది ఎందుకు పేర్కొన్నారంటే ఈ వరుస చివర లెమెకు ఉన్నాడు. ఈ వరుసలోని గుణగణాలన్నీ ఇతని కుటుంబంలో ఉన్నాయి. లెమెకుకు యిద్దరు భార్యలున్నారు. వారు అతనికి యాబాలు, యూబాలు, తూబల్కయీను అనే ముగ్గురు కుమారులున్నారు: యాబాలు పశువులు గలవాడు; యూబాలు వాయిద్య సంగీతానికి మూల పురుషుడు; తూబల్కయీను పదునుగల రాగి, ఇనుప పనిముట్లు చేయువాడు. కయీను యొక్క ఆగ్రహము లెమెకు నందు తిరిగి ప్రత్యక్షమయ్యింది, అది ఈ "ఖడ్గ గీతంలో" కన్పిస్తుంది:

> ఓ ఆదా ఓ సిల్లా, నాపలుకు వినుడి లెమెకు భార్యలారా, నా మాట ఆలకించుడి నన్ను గాయపరచినందుకై ఒక మనుష్యుని చంపితిని నన్ను దెబ్బకొట్టినందుకై ఒక పడుచువాని చంపితిని (ఆది. 4:23).

సంక్షిప్తమైన ఈ రికార్డునుండి మనం రెండు పాఠాలను ఏరుకోవచ్చు: (1) భౌతికమైన నాగరికత దేవుని వరము కాదు, అది కేవలం మానవ పురోభివృద్ధి మాత్రమే. (2) నాగరికత మతము కాదు, దానికి ప్రతిగానున్నదీ కాదు, కయీను వంశ క్రమం ఈ దిగువగల తొలి అంశములనిస్తుంది: హత్య, ఊరు, బహు భార్యత్వము, గాయకుడు, (వాయిద్యములు), లోహపు పనివాడు, పద్యము; అయితే, "దేవునితో నడచిన" మనిషికి సంబంధించిన ఒక్క ఉదాహరణ కూడా లేదు.

**7. షేతు వంశావళి** (ఆది. 5). – షేతు తరువాత ఆదాముకు యితర కుమారులు ఉన్నారనేది నిస్సందేహం, వారినుండి యితర వంశపు క్రమాలు దిగాయి. అయితే దీన్ని భద్రపరచడంలో యిది నోవహు వద్దకు నడిపిస్తుందని కాబోలు. (నోవహు) శ్రేష్ఠమైన లక్షణాలను కనుపరుస్తాడు, మరియు అతని ద్వారా వంశం శాశ్వతముగానుండునట్లు చేయబడి, వాగ్దానము చేయబడిన సంతానము వచ్చునట్టు ఏర్పాటు చేయబడింది. ఈ లైను ఈ క్రింది విధంగా పది పేర్లతో కూడియుంది: ఆదాము, షేతు, ఎనోషు, కేయినాను, మహలలేలు, యెరెదు, హనోకు, మెతూషెల, లెమెకు, నోవహు. తొలి చూపులో, జననములు, వయస్సులు, మరణములు అన్నట్టు కుటుంబ రిజిష్టరులా కన్పిస్తుంది, మరియు ఏకంగా కయీను వంశాన్ని పోలినట్టు అనిపిస్తుంది. అయితే కొద్దిగా చెప్పబడినా ఆ లైను (సార)కు బహు భిన్నంగా ఉంది. షేతు, ఎనోషు దినాల్లో "యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది" (ఆది. 4:26). "హనోకు దేవునితో నడచిన తరువాత దేవుడతని తీసికొని పోయెను గనుక అతడు లేకపోయెను" (ఆది. 5:24). దైవికమైన సహవాసము మరియు అమరత్వము ఆశీర్వాదము అనే రెండును ఆ మాటల్లో ఉండడం ప్రాముఖ్యం. నోవహు "నీతిపరుడు," అతడు "దేవునితో కూడ నడచినవాడు" (ఆది. 6:9). రికార్డులు రెండు బహు అల్పంగా ఉన్నా, కయీను, షేతుల వంశావళి చిత్రాలు బహు భిన్నంగా చిత్రించబడ్డాయి.

**8. భ్రష్టత్వము, జల ప్రళయము** (ఆది. 6:1–8:14). – **ఎ. జల ప్రళయముల పారంపర్యాలు.** – ఈ అధ్యాయాలు గొప్ప చరిత్ర సంభవాన్ని వర్ణిస్తున్నాయనేది నిస్సందేహం. మనం ముందుగా చూచినట్టు ఏదెను ప్రతిధ్వనులు మరియు పతనము, అనేవి ప్రాచీన సాహిత్యాల్లో కన్పిస్తాయి. ఆది బైబిలు చరిత్రలో జల ప్రళయం రూఢి పరచబడినంత సంపూర్ణంగా మరి ఏ యితర సంఘటనయు చేయబడలేదు. అది లోతైన, చెరగని ముద్రను విడిచి వెళ్లింది. తురేనియన్, హెమాటిక్, సెమిటిక్, ఆర్యన్ అనే నాల్గు గొప్ప వంశముల పారంపర్యాలలో అది కన్పిస్తుంది. అవి గొప్ప వ్యత్యాసాలు కలిగియుంటాయి: కొన్నయితే, అతి దేవతా విశ్వాసంవలన పూర్తిగా వక్రీకరించబడ్డాయి; అయితే వారు అతి సన్నిహితంగా దగ్గరకు చేరుకున్నది ఓడ నిలిచినట్టు చెప్పబడ్డ స్థలంనొద్ద. చైనావారు, హిందువులు, కల్దీయులు, ఐగుప్తీయులు, గ్రీకు దేశస్థులు, సెల్ట్స్, లాప్స్, ఎస్క్యామాక్స్,

మెక్సికన్స్, మరియు మధ్య, దక్షిణ అమెరికావారు అనే వీరందరు ఈ పారంపర్యాన్ని భద్రపరచారు. వీటన్నిటిలో కల్దీయులది అధిక ప్రసిద్ధిగలది, మరియు అది బైబిలు వర్ణనకు అతి సమీపంగా ఉంటుంది. అది రెండు రూపాల్లో ఉంది: (1) క్రీ.పూ. 260లో బెరోసస్ అనే బబులోనీయుల పూజారి గ్రీకులో వ్రాసింది. ఇది అనేక శతాబ్దాలుగా తెలియవస్తుంది. (2) క్రీ.శ. 1872లో నీనెవె శిథిలాలలో త్రవ్వబడిన కునెయిఫార్మ్ బిళ్లలు – దాదాపు 25 శతాబ్దాలు నిదురించిన తరువాత వెలిశాయి.[4]

**బి. జల ప్రళయానికి నైతిక కారణాలు.** – జల ప్రళయమనేది కేవలం భౌతికమైన వినాశనం మాత్రమే కాదు. అది ఉన్నతమైన నైతిక సంభవమైయున్నది. ఆది. 6:5 చదువు. సమాజం నైతికంగాను, నిరీక్షణలేనిదిగాను చెడిపోయింది. భ్రష్ఠత్వపు కారణాలు దూరంగా వెళ్లి వెదకనక్కరలేదు. ఆది. 6:1–5 చదువు. కయీను, షేతు అనే వారి రెండు వంశాలను గురించి ఏమని చెప్పబడిందో జ్ఞాపకం చేసికో. అది బొత్తిగా దిగజారిన స్థితి ("దేవుని కుమారులు") షేతు యొక్క సంతతివారు, ("నరుల కుమార్తెలు") కయీను సంతతి వారితో మిశ్రిత వివాహాలు చేసికొన్నదానికి ప్రతిఫలమైయుండవచ్చు (ఆది. 6:2). దుష్టత్వంతో జరిగిన ప్రతి రాజీలో, తప్పువైపుకే లాభాలు వెళ్లుతుంటాయి. భ్రష్ఠత్వానికి ప్రతిఫలంగా వచ్చింది (మానవ) జాతి వినాశనమే. మితిమించిన నేరం మితిమించిన దండనను పొందుతుంది. కఠోరమైన నేరస్థుడు జీవిత కారాగారాన్నైనా అనుభవిస్తాడు లేక చనిపోయేవరకు గొంతుకు ఉరి వేయబడతాడు. తమ నేరాలనుబట్టి భూమిమీదనుండి తుడిచి వేయబడినవారు జల ప్రళయానికి ముందు కాలం వారు మాత్రమే కాదు. నీటివరద, సొదొమను లేకుండ కాల్చివేసిన అగ్నివాన, తెగులు యొక్క గాలి, యుద్ధమనే తుఫాను లేక పెనుగాలి, (వగైరాలు) తీర్పుయొక్క దేవుని సందేశాలుగానే ఉండిపోయాయి.

**సి. జల ప్రళయానికి సాధనము.** – భూమిని సృజించిన ఆయనే దాని నాశనము కొరకు చాలినన్ని సాధనాలను తన వశములో నిలుపుకొన్నాడు. మానవ యుగానికి ముందు మాటి మాటికి భూమి వర్షముచేత ముంచి వేయబడుతూ, సముద్రాల అడుగున మునిగియుంది. మహాగాధ జలముల ఊటలన్నియు విప్పబడ్డాయి, ఆకాశపు తూములు తెరవబడ్డాయి (ఆది. 7:11). మానవ ప్రత్యక్షతకు ముందు తరచుగా ఏది జరుగుతూ ఉండేదో, దేవుని కరుణాహస్తమును బట్టి, గొప్ప నైతిక ఉద్దేశం కొరకు, మరల అలా జరగడం సులభమే. పశ్చిమ ఆసియాలోని కొన్ని భాగాలు యింకను సముద్ర మట్టానికి తక్కువగానే ఉన్నాయి, పల్లముగానుండే యితర భాగాలు నీళ్లతో ముంచివేయబడి వేల కొలది జనులను భూమిమీదనుండి తొలగించింది.

**డి. జల ప్రళయ కాలకొలత, విస్తీర్ణము.** – నలభై దినాలు వర్షం కురిసింది. నూట ఏభై దినాలవరకు నీళ్లు పైకి ఉబుకుతునే ఉన్నాయి. అవి ఆరిపోడానికి రెండువందల ఇరవైయయిదు దినాలు పట్టాయి. అది లోక వ్యాప్తమైనదైనా అయ్యుండాలి, లేదా వారు యింకా విస్తరింపక ముందు మానవ చరిత్ర ఆరంభము కాకముందే ఆ జనులవరకు చెందినదైనా అయ్యుండాలి. చెప్పబడేదేదైనా, సార్వత్రికమైన పారంపర్యం విస్తరించి వ్యాపించక ముందు ఆరంభ చరిత్రలో సంభవించినదైనా అయ్యుండాలి. ఈ రెండింటిలో ఏ ఒకటైనా, విశ్వ జనీనత పారంపర్యం సరియైయుంటుంది.

ఇ. **నోవహు జల ప్రళయము.** – కొందరి పేర్లు ఎల్లప్పుడు గొప్ప సంఘటనలతో జతకూడి ఉంటాయి. లింకన్ బానిస విముక్తితోను, క్రోమ్‌వెల్ కామన్ వెల్తుతోను, మోషే నిర్గమముతోను జతకూడియున్నారు; అలాగే నోవహు జల ప్రళయంతో ఉంటాడు. ఆది. 6:9; 7:1; యెహెజ్కేలు 14:14 చదువు. నోవహు దేవుని మనిషియైయున్నాడు, భ్రష్టత్వపు యుగంలో నాయకునిలా రూపొందాడు. బలిపీఠం వెంట బలిపీఠం కూలిపోయింది, కాని నోవహు బలిపీఠం నిప్పులు జల ప్రళయంతో ఆర్పివేయబడేవరకు పోలేదు. ఒంటరిగా నిలిచియుండడానికి ధైర్యం కావలసివస్తుంది. కొద్దిమందిని మాత్రమే వెంటాడగలిగే చోటికి నోవహు నడిపించడానికి సాహసించాడు. నోవహు యొక్క పరిపూర్ణమైన విధేయత మరియు క్షేమం, నిరీక్షణలేని చెడుతనం మరియు (మానవ) జాతి నాశనం – అనేవి చెక్కుచెదరని పాఠాలుగా నిలిచిపోయాయి. నూటా యిరవై సంవత్సరాలు నోవహు పూర్ణంగా ప్రకటించాడు (విశ్వాస) వీరత్వంతో జీవించాడు. తన పనియంతటికి కేవలం ఏడుగురు మాత్రమే మారారు: తన భార్య, అతని కుమారులైన, షేము, హాము, యాపేతు, తమ భార్యలతో. అయినా, నోవహు విజయవంతుడే: అతడు తన విధిని నెరవేర్చాడు, అతడు జల ప్రళయాన్ని దాటాడు.

సూచనలు

[1]Dean had "wrought." [2]See Cunningham Geikie, "*Hours With the Bible*," Vol. I., Chap. 8. [3]F. Delitzsch, quoted in Smith's *Old Testament History*, p. 29. [4]See Cunningham Geikie, "*Hours With the Bible"; or "The Scriptures in the Light of Modern Discovery and Knowledge,*" Vol. I., Chap. 13.